విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.23-03-2017.

# గంజాయి కేసులో 7గురు నిందితుల అరెస్టు.

# సుమారు 200 కేజీల గంజాయి స్వాధీనం.

ఈ మధ్యకాలంలో గంజాయి రవాణాపై గట్టి నిఘాను ఏర్పాటు చేసిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్గారు వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ది.22.03.2017న టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరియు భవానీపురం పోలీసులు కలిసి భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపూడి ఒన్ సెంటర్ సమీపంలో ఒక కారును మరియు 200 కేజిల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే... నిందితులు విశాఖపట్నం, ట్రైబల్ ఏరియాకు చెందిన 1) గడుతూరి బాస్కరరావు, 2) సాంగ్ వెంకటరమణ, 3) కాంతరి బాస్కరావులు అక్కడ కూలిపనులు చేసుకుంటారు 4) ఐతిమహేష్‌బాబు కారుడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. అంతేకాకుండా వీరందరూ కలిసి అక్కడ ట్రైబల్ ఏరియాలలో గంజాయిని తక్కువ దరకు తీసుకుని ఇతర ప్రదేశాలలో ఎక్కువ ధరకు అమ్ముకుంటారు. వీరిపై గతంలో కూడా గంజాయి కేసులు కలవు. ఈ క్రమంలో వీరు మరియు వరంగల్ జిల్లాకు చెందిన అరుగుల రాము మరియు గోవింద్ యాదవ్ ప్రసాద్‌లతో బేరం కుదుర్చుకుని నిజామాబాద్ పరకాలకు తీసుకువెళ్ళే విధంగా మాట్లాడుకున్నారు. వెంటనే ది.20.03.2017వ తారీఖున విశాఖపట్నం ట్రైబల్ ఏరియాలో సుమారు 200 కేజీల గంజాయిని తీసుకుని వాటిని కారులో తరలించే క్రమంలో మార్గమధ్యలో పశ్చిమగోదావరి జిల్లాలోని చేబ్రోలు గ్రామంలో కారు రోడ్డు ప్రమాదానికి గురవ్వగా వెంటనే పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కేత శ్రీనివాసరావు సహాయంతో వేరోక కారును ఎక్కువ కిరాయికి మాట్లాడుకుని నిజామాబాద్ తరలించే సమయంలో విజయవాడలో వీటిని దించుకుని తరువాత వేరోక కారులో వెళదామన్న ఉద్ధేశంతో గొల్లపూడి ఒన్ సెంటర్ సమీపంలో వారు గంజాయిని కారునుండి దించుతున్న సమయంలో పోలీసులు పట్టుకోవడం జరిగింది.

ది.22.03.2017న నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారికి రాబడిన పక్కాసమాచారం మేరకు డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ పాలరాజు ఐ.పి.యస్ గారి ఆధ్వర్యంలో పశ్చిమ ఎ.సి.పి. గుణ్ణం రామకృష్ణగారు మరియు టాస్క్‌ఫోర్సు ఎ.సి.పి. ప్రసాదరావు గార్ల పర్యవేక్షణలో భవానీపురం పోలీసులు మరియు టాస్క్‌ఫోర్సు పోలీసులు కలిసి వారిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 200 కేజిల గంజాయి మరియు ఒక స్కోడా కారును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

----xx---